# 29

# సిలువ యొక్క పెద్ద మాటలు, 2

## 2 కొరింథీయులకు 5:17-21

*"... అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను" (2 కొరింథీయులకు 5:19).*

### సమాధానపరచుట

రక్షణ అనునది బదులుచేత కలిగినది మరియు కలుగుచున్నది. ప్రత్యామ్నాయం యొక్క గురి సమాధానపరచుట. సమాధానపరచుటను గూర్చి మనకు కలిగియున్న సమస్త అవిచారితాభిప్రాయాలను ముందుగానే మనలో ఉన్న అభిప్రాయాలను మన మనస్సులోనుండి తొలగించుకొందుము. ఆ తదుపరి ఈ ప్రక్రియలో కొనసాగిస్తుండగా ప్రారంభంనుండి మొదలిడుదము. దాని ప్రాముఖ్యతనుబట్టి దానిని పొందునట్టు నిశ్చయత కలిగియుందుము.

నేడు క్షమాపణ అనునది "లోపల" ఉన్నది. ఆలోచనలో, మారుమనస్సు లేదా పశ్చాత్తాపము లేకుండానే పిల్లలకు "ఐ యాం సారిని" చెప్పుట బోధించబడుచున్నది. క్షమాపణ "లోన" ఉన్నది; ఒప్పుకొను బాధ్యత "బయట" ఉన్నది. లేఖనాలు గంభీరమైన మారుమనస్సును ప్రకటిస్తుంది. "క్షమాపణ చెప్పు" అనే పదం లేఖనములలో కనుగొనలేము.

దగ్గరైన ఇద్దరు స్నేహితులను చిత్రించుదాము, తరువాత వారు విడిపోయిన సంబంధమును చిత్రించుము. వారికి సమాధానపరచుట అనగా, వారి మధ్య ఉన్న సంబంధము మునుపు ఉన్నట్లుగానే పునరుద్ధరించబడవలయును. సమాధానపరచడము ద్వారా తప్పిపోయిన వారు కనుగొనబడును, చనిపోయిన వారు జీవింపజేయబడును మరియు పాపము క్షమించబడును. ఇది ఎలాగు జరుగును? మొదటిగా, బాధింపబడినవాడు అన్నిటికంటే ఎక్కువగా పునరుద్ధరించబడవలయును. రెండవదిగా, అపరాధి కూడ పునరుద్ధరించబడుటను అన్నిటికంటె ఎక్కువగా కోరుకొనవలయును. నేడు, సమాజము, బాధ్యతలనుండి స్వేచ్ఛ కావాలని కోరుకుంటున్నది. బాధింపబడినవాడు మరియు అపరాధి పునరుద్ధరించబడుటకు వెల చెల్లించుటకు యిష్టపడవలయును. ఈ సత్యమును మనము అవగాహన చేసుకొనవలయును!

క్షమాపణ అనగా ఒక వాదమును ముగించుకొని వేరుగా జీవించుట కాదు. సమాధానపరచుట అనగా "అంతర్యుద్ధం" కాదు. సమాధానపరచబడకుండా అనేక పాపులకు క్షమాపణ కావాలి. వారు బాధ్యతలనుండి స్వేచ్ఛగా ఉండాలనుకుంటారు.

కాని పునరుద్ధరింపబడుటకు యిష్టపడరు. క్షమింపబడుట అనగా సమాధానపరచబడి కలిసియుండుట.

ఒక విధముగా అపరాధి బాధింపబడినవారి దయకొరకైయుంటాడు. మన పాఠ్యభాగము మనకు చెప్పునదేమనగా, దేవుడు తనకు తాను మనలను క్రీస్తునందు సమాధానపరచుకొన్నాడు. దేవుడు తనకు తానుగా లోకమును తనకు సమాధానపరచుకొన్నాడు; దేవుడు లోకమునకు తనను సమాధానపరచుకొనలేదు. మొదట ఎవరు కదిలారు? దేవుడు చేసాడు! నేను మారుమనస్సు పొందకముందే యేసు నాకొరకు చనిపోయాడు! నేను పుట్టకముందే దేవుడు నాకొరకు క్షమాపణ (సువార్త ద్వారా)ను ఏర్పాటు చేసాడు! పాపులు తిరిగి రావాలని దేవుడు కోరుచున్నాడు! ఎలాగైనా, పాపులు తిరిగి తీసుకొనబడాలని. దేవుడు కార్యము చేయకపోతే మానవుడు ఎప్పటికి పాపములోనే నశించి యుండేవాడు. మనము ఆయనకు శత్రువులము, కాని మనము సమాధానపరచబడగలం! మొదట ఎవరు ఆరంభించారు? ప్రేమ తొలిగా ప్రత్యుత్తరం యిచ్చింది!

- బాధింపబడిన వాని యొక్క కృప లేకుండా క్షమాపణ అసాధ్యమైనది.
- అపరాధి యొక్క మారుమనస్సు లేకుండా క్షమాపణ అసాధ్యమైనది.

క్షమించుటకు *ఒకనిని* మాత్రమే తీసుకొనును. సమాధానపడుటకు యిద్దరు కావాలి. తనకు తాను సహాయము చేసుకోలేని ఒక మనుష్యునికి మనము ఏ సహాయము చేయలేము. క్షమాపణ అనునది ఒక అసాధారణమైన కార్యము. బాధింపబడినవాడు వెలచెల్లించుటకు యిష్టపడడు; అపరాధి మారుమనస్సు పొందుటకు యిష్టపడడు. కాకపోతే, వారు సమాధానపడుటకు *రెండింటినీ* చేయాలి. క్షమాపణ సమాధానపరచబడ ుటకు నడిపించకపోతే, క్షమాపణ విఫలమవును.

క్షమాపణ అనునది ముగింపు కాదు (మన సమాజము ఆలోచించునట్లు); కాని క్షమాపణ మూలం, మరియు సమాధానపరచుట అనునది ముగింపు. క్షమాపణ సహజముగా మనలను శిక్షనుండి తప్పించడం మాత్రమే కాక; విరిగిపోయిన బంధమును పునరుద్ధరింపజేసుకొనుటకు మనలను నడిపించును.

## "క్షమాపణ" నియమములు

"ఉండుటకు, లేక ఉండకపోవుటకు, అనునది ప్రశ్న"[1] అని షేక్స్‌పియర్ చెప్పాడు. "క్షమించుటకు, లేదా క్షమించకపోవుటకు – అనునది ఇక్కడ అంశము" అని లేఖనాలు చెప్పుచున్నాయి. నేను క్షమించాలి. నేను క్షమించబడాలి. ఇవి జీవితము యొక్క పెద్ద అంశములు. క్షమాపణ అన్నది మన మందరము దాటుటకు నడువవలసిన వంతెనలాంటిది. మనము క్షమించినప్పుడు మనము ఏమి చేస్తున్నాం? క్షమాపణను మనము అంగీకరించునప్పుడు మనము ఏమి చేయుదుము? "ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము

మీరును ఒకరినొకరు క్షమించుడి" (ఎఫెసీయులకు 4:32) అని పౌలు చెప్పాడు. క్షమాపణ అన్నది దయతో ప్రారంభమగును. మొదట దయ కలిగియుండుడి! తర్వాత క్షమాపణ నియమాలను అభ్యసించుడి. అవి ఏమిటి?

*మొదటి నియమము:* క్షమించనివారు క్షమించబడరు. యేసు యొక్క ప్రార్థనను మత్తయి 6:12-15; మార్కు 11:24-26; మరియు లూకా 11:4ల్లో చదవండి. (మత్తయి 18:35; లూకా 6:37; 2 కొరింథీయులకు 2:7లను కూడా చూడు.) సిద్ధాంతం మాత్రమే నేర్చుకోకు – అభ్యసించుటకు ప్రారంభించు! మన ప్రధాన ఉద్దేశం, క్షమించుటను నేర్చుకొనుట. క్షమించుటకు మొదటివారుగా ఉండుడి!

*రెండవ నియమము:* బాధింపబడినవాడు క్షమించాలి, ఒక వేళ క్షేమముకొరకైతే! క్షమాపణ లేకుండా, ఒకరు చేదుగా, నీచముగా మరియు కోపముగా మారగలడు. గతం, భవిష్యత్తును పరిపాలన చేయకూడదు. క్షమాపణ లేకుండా, ఒకడు బందకాలలో జీవించును. అపరాధి మారుమనస్సు పొందువరకు నీవు వేచియుండినట్లైతే, వేచియున్న నీ జీవితమును వ్యర్థము చేసుకొందువు. ఒక సారి నీ హృదయమందు క్షమించియున్నట్టయితే - అపరాధం - ప్రాథమిక సమస్యగా ఉండదు - అపరాధి మారుమనస్సు పొందినా పొందకపోయినా.

*మూడవ నియమము:* మారుమస్సు లేకుండ క్షమాపణ పొందడము జరుగదు. తప్పిపోయిన కుమారుని యొక్క కుర్చీ మరియు పళ్ళెం సంబంధించినవన్ని అతను దూరదేశములో ఉన్నప్పుడు కూడా అక్కడ ఉన్నవి (లూకా 15), కాని వాటిని ఉపయోగించుటకు అతను మారుమనస్సు పొంది మరియు తిరిగి రావలయును. తప్పిపోయినవాడు పాపము చేయుటకు గృహమును వదిలాడు; క్షమించబడుటకు, అతను పాపము చేయుటను నిలిపి మరియు ఇంటికి తిరిగి రావలసివచ్చినది (లూకా 15:11-24). దూరదేశములో జీవించుచు మరియు పాపము చేయుచు ఉంటే నీవు క్షమాపణను పొందలేవు. క్షమాపణ అక్కడ ఉంది - ఇప్పటికి షరత్తులతోకూడిన విలువకట్టలేని దేవుని క్షమాపణ ఉంది. తప్పిపోయిన కుమారుడు తిరిగివచ్చుటకు తండ్రి బలవంత పెట్టలేదు. దేవుడు మనలను క్షమించునట్లుగా మనము ఆయనకు అవకాశం యివ్వక పోతే ఆయన మనలను క్షమించలేడు.

అమాయకునికి క్షమాపణ అవసరం లేదు; వారి పక్షమున వాదించాలి మరియు రుజువు చేయాలి. పాపులు అమాయకులు కారు. పాపులు బలి అయినవారు కారు. పాపమునకు సంబంధించిన పూర్తి బాధ్యతలు మనము అంగీకరించాలి. మన నేరాలను: "నేను చేసాను" అని అంగీకరించాలి. కీర్తనలు 51 చదువుము. అప్పుడు మనం మారుమనస్సు (మార్పు) పొందాలి. కొందరు "అది విషయమే కాదు" అని అనవచ్చును. పాపము, అపరాధం, మరియు అప్పగించుట అనునవి విషయములు! పాపులు అతిక్రమించినవారు!

పాపం పై చర్య తీసుకోవాలి. పేతురును గుర్తు తెచ్చుకో? అతడు ఏడు మార్లు క్షమించుటకు యిష్టపడ్డాడు (మత్తయి 18:21-35). యేసు దానిని పెంచి డెబ్బది మార్లు అని చెప్పాడు! లూకా 17:3, 4ల్లో అతడు "ఏడు" సంఖ్యను ఉపయోగించాడ

౨. పేతురు వింటున్నాడు; కాని అతడు ఆలోచించడం లేదు, నేర్చుకోడం లేదు లేక అభ్యసించడానికి ప్రారంభించలేదు. క్షమించుటకేదియు అతి పెద్దదికాదు లేక అతి ఎక్కువ కాదు (మత్తయి 18:21–35). అదే సమయంలో క్షమాపణ పాపం చేయుటకు అనుమతి పత్రం కాదు (గలతీయులకు 6:7).

సమాధానపరచుట క్షమాపణకంటె అధికమైనది. రక్షణను క్షమాపణకు తగ్గించుట దాని సంపూర్ణతను అపహరించుటయే. మారుమనస్సు పాపంనుండి తిరుగుట మాత్రమే కాదు. దేవుని వైపు తిరుగుటను అది కలిగియుంది. తప్పిపోయిన కుమారుడు క్షమించబడి బానిసగా చేయబడియుండచ్చు. దేవునికి కుమారులు కావలెను, కాని బానిసలు కాదు (లూకా 15). పాపులు వారి సమాధానమును సంధించలేరు, కాని దేవుడు దానిని వారికి యిచ్చునప్పుడు వారు దానిని తిరస్కరించవచ్చును. “నేను యిక్కడ ఉన్నది నీకు తీర్పుతీర్చుటకు కాదు” అన్న సుపరిచయమైన మాట తిరిగి పరిశీలించబడాలి! మారుమనస్సు పాపము యొక్క తీర్పును కలిగియున్నది. దేవుడు పాపమును ఏ దృష్టితో చూస్తున్నాడో అలాగు మనము చూచునంత వరకు మనము తీర్పును, మారుమనస్సును, మరియు క్షమాపణను కలిగియుండలేము. మారుమనస్సు వెనువెంటనే కలుగదు, కాని చాలా ఆలస్యముగా కలుగును.

*నాల్గవ నియమము:* క్షమాపణ ఒక నొప్పిలేని భవిష్యత్తును హామీవ్వదు. క్షమించబడిన పాపమునకు యింకా పర్యవసానం కలిగియున్నది. కాలము మరియు మరచిపోవు స్థితి క్షమాపణ కాదు. దేవుడు మన పాపములను ఏ మాత్రమును యిక గుర్తుచేసుకొనడు (యిర్మీయా 31:34; హెబ్రీయులకు 8:12; 10:17), కాని యిది “ఆత్మీయ మతిమరుపు కాదు.” పాపము పర్యవసానం కలిగియున్నది. దావీదు రాజు యొక్క బిడ్డ చనిపోయినది. క్షమించబడిన ఇశ్రాయేలీయులు శిక్షించబడినారు. యెరూషలేము “ఒక పాత్రవలె తుడుచిపెట్టబడినది” (క్రీ.శ. 70నందు). పాపులు యింకను పీడకలలను కలిగియున్నారు. “నా అతిక్రమములు నాకు తెలిసేయున్నవి,” అని దావీదు వ్రాసాడు (కీర్తనలు 51:3).

క్షమాపణ ఒక బహుమానము, అయినప్పటికి ఇది భూమీమిద అన్నిటికంటే చాలా ఖరీదైనది (రోమీయులకు 5:10). క్షమాపణలాంటి బహుమతులను మానవులు వినయంతో స్వీకరించాలి మరియు గొప్పగా సంతోషించాలి. మన క్షమాపణను మనము అంగీకరించినప్పుడు మాత్రమే మనము ప్రేమించవసినంతగా, ప్రేమించగలిగినంతగా ప్రేమించవలయును (లూకా 7:36–50). క్షమించడము అంటే మరిచిపోవడం కాదు; అది మరలా మొత్తము మీద ప్రారంభించబడుతుంది.

*సిలువే …*
*తప్ప మరొక మార్గము లేదు!*

---

సూచన

[1]William Shakespeare *Hamlet* 3.1.56.